గ్రహస్థితి:

మేషంలో కేతువు; వృషభంలో కు జు డు; కన్యలో గురువు; తులలో రాహువు; వృశ్చికంలో శని, మీనంలో సూర్య, బుధ, శుక్రులు; చంద్రుడు ధనుర్మకర, కుంభ, మీనాలలో.

* * * *

బంగారం ధర 25, 26, 29, 30 తేదీలలో తేజీ రాగు అవకాశం వుంది.

* * * *

వెరుశనగ నువ్వు, నూనె ధరలు 24, 25 తేదీలలో మందీగాను, 26, 27, 28, 29 తేదీలలో తేజీగాను వుంటవి.

తారాబలం-చంద్రబలం

1957 మార్చి [illegible] తేదీ ఆదివారంనుంచి మార్చి 30వ తేదీ శనివారంవరకు

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం తొందరపాటువల్లను, పట్టుదలవల్లను అవసరమైన వ్యవహారాలలో చిక్కుకొనటం, దానికై డబ్బు ఎక్కువగా ఖర్చు చేయటం జరుగుతుంది. ఈ వారం ఆరోగ్యం మధ్యమంగా వుంటుంది. ఈ సందర్భంలో మీరు చాలా హుషారుగా వుండటం అవసరం. ఏ సందర్భంలోనను తొందరపడి ఎవరికీ ఏ విధమైన వాగ్దానం చేయరాదు. మీరు పైకి ఏమీ తెలియనట్లు వుంటూ చిక్కు వ్యవహారాలలో తల దూర్చకుండా తప్పుకొనటం మంచిది. ఈ వారం డబ్బును గురించి చిక్కు ఏర్పడుతుంది. ఇందువల్ల మీరు మీ గౌరవానికి కూడ, హానికరం గాని లోటుపడవచ్చుటన్న సూచనలున్నవి. ఉద్యోగ, వ్యాపారాలలో మీరు ఏంత బిగువు చూపితే అంత మంచిది. పిల్లల శుభ కార్యాలను గురించి తొందరుపడవద్దు. 25, 26 తేదీలలో సంఘ గౌరవం, కార్యసిద్ధి.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం చాలా అనుకూలంగా వుంటుంది. అప్రయత్నంగా వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి కలిగేటట్టు మార్పులు వస్తవి. ఈ వారం పిల్లల శుభ, సంతోష కార్యాల విషయమై బాగా అనుకూలత కనబడుతుంది. ఈ వారం స్థిరాస్తిని వృద్ధి చేసుకొంటారు. ఆ సంబంధమైన కోర్టు వ్యవహారాలలో జయం లభిస్తుంది. మనుష్య ప్రయత్నం విశేష అవసరం లేకుండా కేవలం దైవవ్యాయ బలంతో గొప్ప విజయాలు సాధిస్తారు. ఈ వారం అతి ముఖ్యమైన దూర ప్రయాణాలు చేస్తారు. ఆ ప్రయాణాలవల్ల కీర్తి, లాభాలు కలుగుతవి బంధు, మిత్రులవల్ల మెప్పు పొందుతారు కుటుంబంలోని వారితోద్వేషాలు ఎక్కువగా వుంటుంది. ఈ వారం డబ్బు చిక్కు వుండదు. 24, 25 తేదీలలో ప్రయాణాలు, అధికారుల వల్ల విశేష అనుకూలత.

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం మీరు మీ ఉద్యోగ వృత్తులను గురించి అసంతృప్తి పడవలసిన అవసరం వుండదు. ఈ వారంలోని మొదటి రెండు మూడు రోజులలో డబ్బు యిబ్బంది కొద్దిగా కనబడినా తరువాత డబ్బు యిబ్బంది ఏ కొంచెమో వుండదు. మీ విషయంలో తేలికగా చూస్తున్న కొందరికి ఆశ్చర్యం కలిగించేటట్లుగా కొన్ని పెద్ద ఖర్చులు వసులను సునాయాసంగా సంతోష ముఖంతో విజయవంతంగా గట్టెక్కిస్తారు. ఈ వారంకూడ ఆరోగ్యం విషయమై హుషారుగా వుండండి. సంఘంలో ఉన్నతస్థితి తెలిస్తుంది. కోర్టు కేసులలో అనుకూలత కలుగుతుంది. పిల్లల శుభ కార్యాలను గురించి అనుకూలనిర్ణయాలు జరుగుతవి. సమయవంతమైన వారం. 29, 30 తేదీలలో వ్యవహారిత్యామవళ్ళంతి,అప్పులలో సంతోష కాలక్షేపం.

కర్కాటకం : [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]

ఈ వారం డబ్బు విషయమై చాలా చికాకుగా వుంటుంది. ఖర్చులు పెరుగుతవి. బంధువుల తాకిడి, దానివంటి మరికొన్ని తప్పనిసరి ఖర్చులు ఈ వారం ఎక్కువగా వచ్చిపడుతవి. ఇందువల్ల ఈ వారం డబ్బు ఇబ్బంది ఎక్కువగా వుంటుంది. పిల్లల శుభ కార్యాలు అందివస్తవి. ఈ సంవత్సరంలో బరువు బాధ్యతలు మీరు మొదటి ప్రారంభించిన అంచనాలను మించి పోతవి. ఈ వారం విజయవంతమైన దూరపు ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలలో అనుకూల వార్తలు వింటారు. వాహనాలు, అలంకారాలు వృద్ధిచేసుకొనే అవకాశాలు వున్నవి. ఉద్యోగ,వృత్తులలో స్థిరమైన అభివృద్ధి వచ్చే సూచనలు కనబడుతవి. 28, 29 తేదీలలో ఆశ్చర్యం, డబ్బు చిక్కు.

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఇది బాగా యోగకాలం. మీ మాటకు విలువ, గౌరవం పెరుగుతవి. ఉన్నత స్థితి, అధికారాలలో వున్నవారు మీ మాటలను పెద్ద చేస్తారు. మీకు కొన్ని ముఖ్య వ్యవహార ప్రయత్నాలను గురించి గొప్ప ధైర్యం వస్తుంది. ఈ వారం దూరపు ప్రయాణాలు చేయవలసిన అవసరం అకస్మాత్తుగా వస్తుంది. ఇందువల్ల కొంత ఆశ్చర్యానికి అంగీకరించవలసి వస్తుంది. అయినా అసంతృప్తి తెచ్చవలసిన అవసరం వుండదు. అధికారుల, అధికారుల అనుకూలతవల్ల మీ వ్యాపార, వృత్తులలో ఈ వారం బాగా యోగదాయకంగా వుంటుంది. స్థిరాస్తి వృద్ధిచేసుకొనే సూచనలు వున్నవి. పిల్లల విషయమై కొంత అశాంతి కలిగే సూచనలు వున్నవి. 25, 26, 27 తేదీలలో కాళ్ళకుదెబ్బలు, డబ్బు చిక్కులు, అనవసర ఖర్చులు.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

లోగడ చేసిన కొన్ని పొరపాట్లవల్ల యిప్పుడు చిక్కులలో పడవలసి వస్తుంది. మీరు మీ చిక్కులలోనుంచి బయట పడవలెనని చేసే ప్రయత్నాలలో అనుకూలత తక్కువగా కనబడుతుంది. అయితే, మీరు ప్రయత్నం చేయడం యింకొక దారిలో యింకొక మనుష్యునివల్ల అకస్మాత్తుగా కొంత అనుకూల సహాయం జరుగుతుంది. పిల్లల సంతోష కార్యాలను గురించి అకస్మాత్తుగా వచ్చివడే ఆనారోగ్యంవంటి చిక్కులను గురించి శక్తికి మించిన ఖర్చులు కొన్ని పైన పడుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో మీకు కలిగే అనుకూల పరిణామాలను కొందరు అడ్డు పడటానికి ప్రయత్నించినా ఆ ప్రయత్నాలు నెరవేరవు. వారం చివర రోజులలో త్రిప్పట ఎక్కువ. 25, 26 తేదీలలో అసంతృప్తికరమైన ఆదాయం, సంఘంలో గౌరవ ప్రశంసలు.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

పైకి ఏ లోటూ లేనట్లుగానే కనబడుతూ వుంటుంది. సాధారణమైన ధనాదాయం, దానికి మించిన ఖర్చులు, బంధువులు, మిత్రులు రావటం పోవటం—ఈ మొదలయిన కలాపాలకు ఏమీ లోపం వుండదు. కాని, మీకు దేహ సౌఖ్యంగాని, మనశ్శాంతి గాని కనబడవు. కుటుంబంలో మొండి చిక్కులు కొన్ని తలఎత్తుతవి. ఎంత ప్రయత్నించినా, అవి ఒక పరిష్కారానికి రావు. పైగా, ఈ సంబంధంలో కొత్త వివాదాలు కొన్ని ఏర్పడే అవకాశాలు కనబడుతున్నవి. దేహారోగ్యం బాగుండదు. అప్పులకు సంబంధించిన చిక్కులు వస్తవి. ఈ వారం చివర రోజులలో ముఖ్యమైన దూరపు ప్రయాణం బకటి చేయవలసి వస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం చివర అభివృద్ధి సూచనలు కనబడుతవి. 25, 26 తేదీలలో శుభ వార్తలు, అధికారులవల్ల సహాయం.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

మీరు ఈ వారం జాగ్రత్తగా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూచుకొంటే యిక ఏ విషయంలోను లోపం వుండదు. వ్యాపార, ఉద్యోగాలలో హోదా, గౌరవాలు పెరుగుతవి. రాబడి కూడా పెరుగుతుంది. అప్రయత్నంగా, అకస్మాత్తుగా ఆరోగ్యమీఖంట్లోనే 4'×3' స్క్రీన్ మీద 35 ఎం. ఎం. ఫిలిములను చూ పి ం చి సంతోష పెట్టగల్గుతను. ఇది టూరింగ్ సినిమాలకు కూడా అవసరాలను యివ్వకపోవడం జరుగుతూవుంది. ఇటువంటి నిర్బంధాల వల్ల మన దేశంలో చిత్రనిర్మాణం పరిష్కంభనలో పడివుంది. 35 కోట్ల ప్రజలకు 3,000 సినిమా థియేటర్లు, 500 టూరింగ్‌సినిమాలు మాత్రమే వున్నాయి. దేశంలో 5,61,107 పట్టణాలు, గ్రామాలలోను 2,000 పట్టణాలకు మాత్రమే సినిమా సౌకర్యం వుందన్నమాట. అంటే 30 కోట్ల ప్రజలకు, లేదా 5,000 పట్టణాలకు సినిమా అందుబాటులో లేదన్నమాట. జాతీయ సినిర్మాణానికి బ్రహ్మాండమైన ప్రణాళికలను రూపొందించుకొంటున్న మన దేశానికి చలన చిత్ర రంగంలో ఈ పరిస్థితి చాలా లోపమైనదనక తప్పదు.

సినిమాపట్ల దేశీయ రాష్ట్రాలలోని ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరి విచారకరమైనది. ఫిలిం ఎంక్వయిరీ కమిటీ దేశంలో సినిమాథియేటర్ల సంఖ్య హెచ్చింపబడవలసిన అవసరము చేసింది. టూరింగ్ సినిమాల ప్రయోజనాన్ని గురించి కూడా ఫిలిం ఎంక్వయిరీ కమిటీ ఉగ్గడించింది. ఒక్క మద్రాసు రాష్ట్రప్రభుత్వమే టూరింగ్ సినిమాల విషయంలో నిర్బంధాలను సడలించింది. సమాచార చిత్రవిచిత్రతలు గ్రామీణ ప్రజలకు వినోదాన్ని సమకూర్చడానికేగాక, జాతి పునర్నిర్మాణానికి తలపెట్టబడిన పెక్కు ప్రణాళికలను, కమ్యూనిటీ ప్రాజెక్టులనట్లు ప్రజలలో శ్రద్ధాసక్తులను పెంపొందించగలవు.

(స్క్రీన్‌లో వ్యాసం ఆధారంగా)

కుంభం : [ధనిష్ఠ 3, 4. పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఇది మంచి కాలానికి ఆరంభ దశ అని అనుకోవచ్చు. ఈ వారం రెండవ భాగంలో కుటుంబ వ్యవహారాలలోను, డబ్బు పరిస్థితులలోను తృప్తికరమైన మార్పులు వచ్చే లక్షణాలు కనబడుతవి. ఈ వారం చేతిలోకి మామూలుకన్నా, కొంత ఎక్కువ డబ్బు వస్తుంది. మీ మనస్సుకూ, మీ కుటుంబంలోని వారి మనస్సుకూ తృప్తి నిచ్చేటట్లు కొన్ని అవసరమైన ఖర్చులను చేస్తారు. ఇతరులకు సహాయం చేయటం ఎక్కువ. ఈ సంబంధంలో శ్రమ అని ఆలోచించకుండా కొంత త్రిప్పటకూడా భరించటం జరుగుతుంది. కుటుంబంలో శుభకార్యాలు జరిగే సూచన లున్నవి. మనస్సులో భయం, సందేహాలు ఈ వారం అంతా, వుంటూ వుంటవి. 27, 28, 29 తేదీలలో పిల్లలవల్ల కొద్ది ఆశాంతి; డబ్బు రాబడి.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం సుఖ వస్తు అనుభవం లోటు లేకుండానే వుంటుంది. కాని, ఆ సంబంధమైన సంతృప్తి మనస్సుకు వుండదు. ప్రపంచం అంతా శూన్యంగానే మనస్సుకు తోస్తుంది. ఈ వారం డబ్బు రాబడి చాలా ఎక్కువగా వున్నా, ఖర్చులు కూడా ఎక్కువగా వుండటంవల్ల రాబడివల్ల వుండవలసిన నెమ్మది వుండదు. ఈ వారం మధ్యలో దూరపు ప్రయాణాలు చేస్తారు. స్థిరాస్తి క్రయ, విక్రయ ప్రయత్నాలు ఒక దారికి వస్తవి. శుభ, సంతోష కార్య సందర్భాలలో వివాదాలు రావచ్చు. ఉద్యోగ, వ్యాపారాలలో కొత్త మనుష్యుల సంబంధం ఏర్పడుతుంది. అందువల్ల కొత్త ఆశాంతి రేగుతుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలం అవుతవి. 29, 30 తేదీలలో పిల్లల అనారోగ్యం; వ్యర్థ ప్రసంగాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి, 147/11 డి. బాలాజీనగర్, మద్రాసు-14.

సింధులో పాక్ పౌరుల అత్యాచారాలు

ఇండియా ఆక్షేపణకు కరాచీ ఇంకా సమాధానం చెప్పలేదట

న్యూఢిల్లీ, మార్చి 22—హైదరాబాద్ (సింధు)లోని ఇండియా అసిస్టెంటు హైకమిషనర్ గృహంపై ప్రవర్తకులు రాళ్ళు రువ్వినందుకు ఇండియా తీవ్ర ఆక్షేపణకు పాకిస్తాన్ ఇంతవరకు సమాధానం పంపలేదని ఇండియా విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నేడు లోకసభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా వివరం చేశాడు.

ఈ సందర్భంలో ప్రదర్శకులను తరిమివేసి పరిస్థితిని అదుపులో పెట్టడానికి హైదరాబాదులో పోలీసులుగాని, సివిల్ ఉద్యోగులుగాని ఎట్టి చర్య తీసుకోలేదని కూడా ఆయన మరొక ప్రశ్నకు జవాబు చెప్పారు.

శ్రీ ఎన్. జి. రంగారికి సన్మానం

పొన్నూరు, మార్చి 17—తెనాలి నియోజక వర్గం నుంచి లోక సభకు శ్రీ ఎన్. జి. రంగారు ఎన్నికైన సందర్భంలో గత రాత్రి పొన్నూరు బస్‌స్టాండ్ మైదానంలో సన్మానసభ జరుపబడింది. సభా కార్యక్రమానికి ముందు శ్రీ రంగారారిని పురవీధులగుండా వూరేగించారు. సభలో పొన్నూరు ప్రజల తరపున శ్రీ రంగారారికి సన్మానపత్రం సమర్పించబడినది. సన్మానపత్రానికి సమాధానంగా తన్ను ఎన్నుకున్న వోటర్లకు శ్రీ రంగారారు ధన్యవాదాలు సమర్పించారు.

మద్రాసు రాష్ట్రంలో సీలం సమీపంలో అభ్యంకాగల ముడి ఇనుముతో సాలీనా 15,000 టన్నుల ఇనుమును ఉత్పత్తి చేయడానికి ప్రయత్నాలు పారిశ్రామిక రంగంలో ఒక స్కీమును ఇండియా ప్రభుత్వం ఆమోదించింది.

సంయుక్త మహారాష్ట్ర సమితి తరపున బొంబాయి అసెంబ్లీకి పోటీచేసి వోడిపోయిన పి. ఎస్. పాలుకు కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్‌ను కొట్టినాడన్న నేరంపై అరెస్టుగావించబడినాడు.

చిత్రజగతి

ఆర్. ఎస్. ఆర్. పిక్చర్స్‌వారు శ్రీమతి శ్రీరంజని, సూర్యకళ, సంధ్య, జేపీ, ఉమ, శ్రీ నాగేశ్వరరావు, రాజనాల, చలం మున్నగు వారితో "ప్రేమే దైవం" చిత్రం పూర్తి చేస్తున్నారు. శ్రీ ఆర్. నాగేంద్రరావు ఈ చిత్రానికి దర్శకుడు.

* * * *

రాజశ్రీ ప్రొడక్షన్స్‌వారు శ్రీ చిత్రపు నారాయణమూర్తిగారి దర్శకత్వాన, శ్రీమతి అంజలీదేవి, జానకి, కుమారి జమున, శ్రీ గుమ్మడి, ముక్కామల, రేంగి మున్నగువారితో "సతీ అనసూయ" చిత్రం నిర్మిస్తున్నారు.

* * * *

భరణీవారి "వరుడు కావాలి" చిత్రం త్వరలో విడుదల కానుంది.



మార్చి 17 వ తేదీన ఏలూరు అరుణోదయ సంగీత నాట్యమండలి వారు లోకసభకు ఎన్నికైన డాక్టర్ కొమర్రాజు అచ్చమాంబగారికి సన్మానం చేసిన సందర్భంలో తీసిన ఫొటో

కీలుబొమ్మలు-తోలుబొమ్మలు

శ్రీ కె. వి. ఆచార్య

చిన్నకథ

గోపురంలోని గడియారం నాలుగు గంటలు మ్రోయింది తనపని తాను చేసుకుపోతూండింది. అసహన కాలంలో గిలగిలా తన్నుకొని చనిపోయే జీవిలా మునిసిపాలిటీ దీపం బుగబుగమని ఎగురుతూ వుంది చల్లారి పోవడానికి సిద్ధంగా. లోక మింకా నిద్రాదేవి చల్లని ఒడిలో విశ్రాంతి తీసుకొంటూనే వుంది. నాలుగు దిక్కులు నిశ్శబ్దంలో మునిగి వున్నాయి.

క్షణంలో నిశ్శబ్దమంతా బద్దలయిపోయింది కుక్కలు మొరగటంవల్ల—

బూచిలా రేగిన జుట్టు పాలిపోయిన మొహంలో గుంతలుపడిన కళ్ళు, ఎండిపోయిన నాచుగడ్డిలా పెరిగిన గడ్డమూ కదిలివచ్చే కంకాళపంజరంలాంటి స్వరూపమూ—కనిపిస్తే చూచి ఏ కుక్క వూరుకొంటుంది.

ఆ లాంతరు స్తంభాన్ని దాటి ఆ స్వరూపం మెల్లగా మబ్బులోకి కదలిపోయింది. ఒకటి రెండు కుక్కలు వెంటనంటాయి. ఆ స్వరూపం తూర్పువేపున కదలిపోయి మబ్బులో మాసిపోయింది. కుక్కలు వెనుకు వేటాడ్డుకొని వెనుదిరిగి వచ్చి విశ్రమించాయి.

జిజ్ఞాస కల మానవుడెవడయినా ఆ స్వరూపాన్ని ఆ అరుణోదయ సమయంలో చూడడమే సంభవించి "ఏమిటది!" అని దిగాలుగానో, ఆశ్చర్యంగానో అడిగితే.

ఆ గారిలోనే తిరిగి 'ఓగు వెధవలు'అంటారు 'మజ్నూ' అని.

అర్ధ రాత్రులలో శ్మశానంలోకి పిశాచాలతో సరసాలాడే ఆ వూరి మాంత్రికు డంటాడు అదో రకం దెయ్యమని.

అమావాస్యరాత్రులు నిర్విరామంగా వున్నకాలు చదివి బుర్ర బద్దలు చేసుకొన్న ఆ వూరిలోని ఒక సైకాలజిస్టు అంటాడు 'సోమ్నాంబులిస్టు' అని.

నిరంతర పరిశోధనల ఫలితంగా మానవుణ్ణి చూటిమాటికి యంత్రమనే ఆ వూరి మునిసిపీజీషియన్ అంటాడు 'ఎపిలప్టిక్' అని.

అడ్డు తగిలిన ప్రతి మనిషీ 'పిచ్చివాడు' అనే అంటాడు.

అర్థంకాని స్వరూపాన్ని చూచి కుక్కలు మొరగక మరేం చేస్తాయ్?

* * * *

వ్యాయాధికారిగా వున్న రోజుల్లో సుందరంగారు ఏలాంటి మొహాలో చూచారు. ఎన్నెన్ని భావాలో తాండవించే మొహాలు చూచారు. కాని, ఆయన హృదయాన్ని కలవరపెట్టిన స్వరూపమేదీ లేదు, ఉద్యోగపు చట్టాలలో కీలుబొమ్మలా వుండడంచేతనో. లేకపోతే నిజంగా ఇంత విచిత్రమైన స్వరూపమే చూడక పోవటం చేతనో, ఏ మయితేనేం—తా నెప్పుడు ఇంత అనుభూతిని పొందలేదు. రిటైరయిన తర్వాతవూరికి తూర్పుకొనలో ఆశ్రమంలా నిర్మించుకొన్న బంగళాలో సాహిత్యసేవ చేస్తూ వుండిపోయారు సుందరంగారు. కొన్ని రోజులుగా రోజూ ఆ స్వరూపాన్ని కూడటం సంభవిస్తూ వుంది. సైకాలజిస్టు సమాధానం కాని, డాక్టరు సమాధానం కాని ఎవరి సమాధానమూ లయిన జిజ్ఞాసని అణచివేయలేదు. పైగా అతని జిజ్ఞాస అధికమైపోయింది.

తుదకు సుందరంగారుస్వయంగా ఆ స్వరూపాన్ని కలుసుకోదలచారు.

ఒక ఆదివారం అరుణోదయానికి సుందరంగారు లేచి ఇంటి గుమ్మంముందు నుంచున్నారు. మామూలుగా ఆ స్వరూపం ఆ దారినే తూర్పు వేపున వెళ్ళుతూంది. కుక్కలు మొరుగుతున్నాయి. ఆ స్వరూపం మబ్బులో కనిపించలేదు.

సుందరంగారు గుమ్మందాటి ఆ దారినే నడిచారు. ఊరుదాటి కాలిదారిలోచేరి ముందు సాగిపోయారు.

అనంత విశ్వానికే తెల్లని మేలి ముసుగులా నుంచువాన, తూర్పు పాలిమేరలో గూడు కట్టి గుడ్డిగా పెరిగే చేనుచుక్క—నీలాకాశము నిండా మిణుకు మిణుకుమంటూ మిటారిస్తున్న చిట్టి తారలు. కుక్కలు కూడా వెనుదిరిగి విశ్రమించాయి గనుక ప్రశాంతంగా వుంది ప్రకృతి. సుందరంగారు కాలిదారిలో నడిచిపోతున్నారు. ఆ ప్రశాంత వాతావరణము తన ఏకాంత గుమనము సుందరంగారి హృదయంతో ఆ స్వరూపాన్ని గూర్చిన చిత్ర విచిత్ర భావాలని రేకెత్తిస్తున్నాయి.

ఆ నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూ ఎక్కడనుంచో వచ్చే వేణుగానాన్ని విని సుందరం గారు క్షణం నిలిచిపోయారు. ఒక నిమిషంలో ఆ వేణుగానం ఎంత స్రవంతుగా ప్రతిధ్వనించింది! సుందరంగారి హృదయాన్ని విచిత్ర భావాలు ఆవరించుకొన్నాయి. ముందు నడిచారు.

ముందుసాగిపోయేంత ఆ వేణుగానం స్పష్టతరంగా వినిపిస్తోంది. సుందరంగారి హృదయంలో ఏవో పూర్వానుభూతమైన ఒక ఆనందలహరి రాని రాపాడుతూ వుంది. ఆ వేణుగానాన్ని వింటూంటే.

"ఏమి టా పాట!"

వాదాత్మకమైన ఆ పిల్లనగ్రోవి నవ్వడి సుందరంగారి హృదయంలో వర్ణాత్మకమైన గీతికగా ప్రతిధ్వనిస్తూ వుంది.

ఏమిటా పాట.

"ఆ కొండ ఈ కొండరా
బత్తుడా
అందాల పెనుగొండరా
బత్తుడా
అందాల పెనుగొండరా"

ఈ పాట సుందరంగారి పరిశీలనలో పాతదే. పైగా సుందరంగారికి ఆ పాటంటే ఇష్టం కూడా. దాన్ని పల్లీయుల దగ్గర నేర్చుకొన్నారాయన.

సుందరంగారు నడక సాగించారు. అంత దూరంలో ఒక మర్రిచెట్టు అవుపిస్తుంది. ఆకులు రాలిపోయి మోడులుదేరి అల్లంతమేరా ఆవరించిన పెద్ద మర్రిచెట్టు, వేగుచుక్క గుడ్డి వెలుతురులో వెఱ్ఱి మొఱ్ఱిగా వ్రేలాడుతూ నల్లగా అవుపించింది.

కీచురాయి నిరంతరాయంగా కొట్టుకొంటూ వుంది. ప్రక్కనే వెరుపులో, అప్పటికే మేలుకొన్న గొండ్రకప్ప దానికి శ్రుతిని కలుపుతూ వుంది.

సుందరంగారు చెట్టుదగ్గరికి వచ్చారు. ఆయన అడుగులు ఎంత మెల్లిగా పెట్టినా కింద రాలిన ఎండుటాకులు కాలిక్రింద నలిగిపోతూ చప్పుడు చేస్తూనే వున్నాయి.

పిల్లనగ్రోవి రాగాలు ఆగిపోయినవి. చెట్టు మొదట్లో ఆ స్వరూపం నిశ్చలంగా కూలబడింది.

సుందరంగారు సమీపించి క్షణం అక్కడ నుంచొన్నారు. ఆ స్వరూపంలో ఏలాంటి చలనమూ లేదు.

"అయ్యా...." మెల్లగా అన్నారు సుందరంగారు.

ఆ స్వరూపం పలుకలేదు, కదలలేదు.

"ఇటు చూడు!" అనేవే చూస్తూ అన్నారు సుందరంగారు.

శూన్యంగా సుందరంగారి వేపు చూచింది ఆ స్వరూపం.

"ఈ వేళప్పు డిక్కడున్నావే?" అడిగారు సుందరంగారు.

దానికి సమాధానమూ లేదు; చూపులో చలనమూ లేదు.

"మాట్లాడవే....నువ్వు వాయించే పాట.... అదే ఆ పాట...నోటితో పాడగలవా?" సుందరంగారి మాటల్లో ఎందుకో కాస్త వికలత ఏర్పడింది.

మళ్ళీ ఆ స్వరూపం సుందరంగారి మొహంలోకి చూచింది.

ఆ చూపు వెనకాల—ఎన్ని అగాధాల క్రింద్ అగుపించిన రేఖామాత్రమయిన ఏదో భావాన్ని పసిగట్టాలని సుందరంగారు.

"ఆ ఆ పాటే.... చూడు.... ఆ పాటంటే నాకు చాల యిష్టం" అన్నారాయన.

ఇప్పుడు ఆ నిశ్చలమైన కళ్ళల్లో చలనం కాస్త అధికమయింది.

దాన్ని పరిశీలించిన సుందరంగారు తక్షణమే "ఇటుచూడు! దాన్ని వినాలని ఆశగావుంది. ఒకసారి పాడుతావూ" అన్నారు.

ఆ కళ్ళల్లో చిచ్చు తమయిన భావం—అనిర్వచనీయమైన భావం ఒకసారి వెలిగింది.

భావ సంచలనానికోసమే ఎదురు చూస్తున్న సుందరంగారు ఉత్సాహంగా.

"ఒకసారి పాడు వినాలని ఆశగావుంది"

ఆ స్వరూపంలో మరింత మార్పు వచ్చింది. దాన్ని గ్రహించారు సుందరంగారు. "దెయ్యం కాదు మరేమి కాదు. మానవత్వం సంకుచితమై పోయిన మా నవ స్వరూపమే యిది" సుందరంగారి హృదయం ధ్వనించింది. "ఈ పాటకు, ఇతని మానవత్వ వికాసానికి ఏదో సంబంధ ముంది" మళ్ళీ సుందరంగారు—

"ఆ పాట నాకు కూడా వచ్చు..ఇటుచూడు! నేను పిల్లనగ్రోవి వాయిస్తాను, నువ్వు పాడు" అన్నారు.

అతని చేతిలోని పిల్లనగ్రోవిని అందుకొన్నారు సుందరంగారు. మెల్లగా ఒకసారి పిల్లనగ్రోవి వాయించి ఆపి, "ఏదీ పాడు..ఈ... 'ఆ కొండ.... ఈ కొండరా'...పూ పాడు" మళ్ళీ పిల్లనగ్రోవి వాయించటం మొదలెట్టారు సుందరంగారు.

కొంతసేపు అలా వాయించగా తుమ్మెదపాటలా పాట ప్రారంభమయింది.

సుందరంగారు పిల్లనగ్రోవి వాయించారు. ఆ వ్యక్తి పాట పాడినాడు. కదినివిషాలు గడిచిపోయినాయ్. ఇద్దరి హృదయాలు ద్రవించినాయ్. ఇద్దరి కళ్ళు చెమ్మగిలినాయ్.

సుందరంగారి జిజ్ఞాస తీరిపోయింది. అతన్ని మళ్ళీ సామాన్య మానవుణ్ణిగా చేయాలని ఎంతెంతో ప్రయత్నించారు సుందరంగారు. కాని సాధ్యంకాలేదు. రోజు అరుణోదయ సమయంలో మాత్రం తాత్కాలికంగా ఒకసారి ఆ స్వరూపంలో మానవత్వాన్ని వికసింపజేయుట ఒక్క అని వార్యమైన కర్తవ్యంగా భావించుకొన్నారాయన. రోజులు గడిచాయి.

* * * *

సాయంత్రం 5 గంటలయింది. సుందరంగారు సుస్తీగా మంచంలో పడుకొన్నారు. రెండు రోజులుగా ఆయనకి ఒంట్లో సరిగాలేదు. ముసలి డాక్టరు రెండు రోజులుగా రోజూ సాయంత్రం వచ్చి చూసుకు పోతున్నాడు.

ఒంట్లో బాగాలేనప్పుడు—అందులోను తేలికైన చలిజ్వరంలాంటిది వచ్చి మంచంలో పెట్టగా కప్పుకొని పడుకొని వున్నప్పుడు వింత వింత భావాలు మెదడులో దొర్లిపోతుంటాయి. లేకపోతే గడచిన రోజులలోని విషయాలు జ్ఞప్తికి వస్తుంటాయి. సరిగ్గా సుందరంగారు అలాంటి అవస్థలోనే వున్నారు. మంచంలో పడుకొని పూర్వస్మృతులలో వున్నా రాయన.

మామూలుగ్గే—డాక్టరు వచ్చారు. ఆయనతో సైకాలజిస్ట్ ఫ్రెండు కూడా వచ్చాడు.

వాళ్ళ ప్రవేశంతో సుందరంగారి ఆలోచనలు అంతరించిపోయాయి.

'రండి' అని వాళ్ళని ఆహ్వానించారు.

డాక్టరు, సైకాలజిస్ట్—ఇద్దరూ కుర్చీలలో కూర్చొన్నారు.

"ఏమండీ! ఈరోజు ఒంట్లో ఎలావుంది?" సుందరంగార్ని అడిగారు డాక్టరు.

"ఆలాగే వుందండీ" ఏమున్నా అన్నారు సుందరంగారు.

"సుందరంగారూ! మీరు దయచేసి ఆ సోమ్నాంబులిస్టుతో వెళ్ళకండి.... సైకాలాజికల్ ఎఫెక్ట్ కూడా వుంటుంది" సైకాలజిస్ట్ ఫ్రెండ్ అన్నాడు సుందరంగారిని చూస్తూ.

"అవునండీ...నేనూ అదే చెబుతున్నాను. ఆ అపస్మారపు మనిషితో వెళ్ళకండని" డాక్టరు అన్నాడు ప్రోద్బలకంగా.

అక్కడే గుటకలు మింగుతూవున్న ముసలి జవాను కూడా దాన్నే ప్రోద్బలం చేస్తూ.

"అవును బాబూ అదోరకం దెయ్యం.....ఎందు కయినా మంచిది....పోకండి బాబు" అన్నాడు.

"సరే....మళ్ళు వెళ్ళి ఏ పని చూసుకో" అని [illegible] అన్నారు.

[illegible] వెళ్ళిపోయాడు.

"బాబూ, ఆ సోమ్నాంబులిస్టు వెనకతో మీకు పరిచయం వెళ్ళా అయిందండి" వెనుకగా అన్నాడు సైకాలజిస్టు.

"నాతో మీకు....అయిన పరిచయం లేదూ?" బరువుగా అడిగారు సుందరంగారు.

"అబ్బే వాడితో నాకేం పరిచయముండి" నవ్వుతూ అన్నాడు సైకాలజిస్టు.

"డాక్టరుగారు....మీకు పరిచయం లేదా" డాక్టర్ని చూచారు సుందరంగారు.

"అబ్బే....లేదండీ" డాక్టర్ జవాబిచ్చాడు "ఔనులెండి.... ఏడేళ్ళు గడచిపోయినాయ్ కదా ఎలా జ్ఞాపక ముంటుంది." బాధగా అన్నారు సుందరంగారు.

ఇద్దరూ ఆశ్చర్యపోయారు.

"ఏమిటి....జస్టిస్ గారు....మీ మాటలు నాకేం అర్థం కాలేదు" సైకాలజిస్ట్ అన్నాడు

"ఔనండీ...నాకే జ్ఞాపకం లేదు నేను కూడా ఆయన్ని మరచిపోయాను. కాని, ఆ స్వరూపమూ...అందులోను ముఖ్యంగా ఆ పిల్లన గ్రోవి పాట నన్ను ఆకర్షించాయి."

"అతే ఇంతకుముందు... మీకూ ఆయనతో పరిచయముందా?" ఆశ్చర్యంగా అడిగాడు సైకాలజిస్టు.

"ఉందండీ....ఏడేళ్ళ క్రితమే పరిచయం కలిగింది....నా కొక్కడికే కాదు...మీకు పరిచయం కలిగింది....డాక్టర్‌గారికీ పరిచయముంది"

డాక్టరు మొహంలోను, సైకాలజిస్టు మొహంలోను విచిత్రమైన భావాలు తాండవించాయి "అయితే....ఆ మనిషే నంటారా" సైకాలజిస్టు ఆశ్చర్యంగా అడిగాడు.

డాక్టరు ప్రశ్నార్థకంగా సుందరంగారి వేపు చూశాడు.

"ఇప్పుడు మీకు జ్ఞాపకం వచ్చిందా"

"అదేనండీ....భార్యను చంపాడని వచ్చిన కేసే కదాండి" సైకాలజిస్టు జ్ఞాపకం తెచ్చుకొంటూ అన్నాడు.

"ఔను....ఆ...ఔను...భార్యను చంపాడని, ఒక కేసు వచ్చింది" డాక్టరు కూడా జ్ఞాపకం తెచ్చుకొని అన్నాడు.

"ఆ....ఆ కేసే....మీరు..సోమ్నాంబులిస్టు అని స్టేట్‌మెంటు ఇచ్చారు. చూడండి డాక్టర్ గారు...అపస్మారమని స్టేట్‌మెంటు ఇచ్చారు చూడండి ఆ కేసే" చెప్పారు సుందరంగారు

"కాని...మన మంతా మరచిపోయామండీ అన్నాడు డాక్టరు.

"ఏనా....ఆ స్వరూపంలో ఎంత మార్పు వచ్చేసిందీ" స